మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను

# సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 08 ప్రభాతవార్త:** ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను సాధ్యమైనంత వరకు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ మీటింగ్ ద్వారా కొన్ని ఫిర్యాదులను మండల తహసీల్దార్లు, ఎంపీడీఓలతో మాట్లాడుతూ సంబంధిత ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా జిల్లా అధికారుల ద్వారా పరిష్కారమయ్యే ఫిర్యాదులపై కూడా జిల్లా అధికారులను తన దగ్గరకు పిలిపించుకొని ఫిర్యాదు దారుడి ఎదుటనే వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. సుమారు 31 మంది ఫిర్యాదు దారులు వారి ఫిర్యాదులను సమర్పించారు. ప్రతి వారం ప్రజావాణికి అందరు జిల్లా అధికారులు మాత్రమే హాజరు కావాలని ఆదేశించారు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, వారం లోపు పరిష్కరించాలన్నారు. ఫిర్యాదులలో భూ సంబంధిత సమస్యలు, ధరణి సమస్యలను కలెక్టర్ నేరుగా ఫిర్యాదు దారుల సమక్షంలోని ఆయా సమస్యలను పరిష్కరించారు. అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్, డీఆర్డీఓ నర్సింగరావు, సీపీఓ భూపాల్‌రెడ్డి, జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న పి.కలెక్టర్ ఉదయ్‌కుమార్

# గులాబిమయమైన దేవరకద్ర..!

- దేవరకద్రలో ఆర్‌ఓబి వంతెన ప్రారంభం..!
- హాజరైన మంత్రులు,యంపి,జడ్పీచైర్మెన్
- మంత్రులతో కలసి ఎమ్మెల్యే ఆల రోడ్డుషో
- ఆటపాటలతో హోరెత్తించిన బీఆర్ఎస్ కార్యకర్తలు

**దేవరకద్ర,మే08 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్-రాయచూర్ అంత రాష్ట్ర రహదారిపై రూ.24 కోట్లతో నిర్మించిన దేవరకద్ర ఆర్‌ఓబి వంతెనను సోమవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అధ్వర్యంలో రోడ్డు భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డితో పాటు జిల్లా మంత్రి శ్రీనివాస్‌గౌడ్,యంపీ మన్నెశ్రీనివాస్‌రెడ్డి,జడ్పీచైర్మెన్ స్వర్ణసుధాకర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్బంగా దేవరకద్రకు వచ్చిన మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డితో పాటు జిల్లా మంత్రి శ్రీనివాస్‌గౌడ్, యంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి,జడ్పీచైర్మెన్ స్వర్ణసుధాకర్‌రెడ్డిలకు స్థానిక పెద్దచెరువు వద్ద మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.స్థానిక సంతబజారు నుంచి పాతబస్టాండు, కొత్తబస్టాండు మీదుగా కొత్త సినిమాటాకీసు వరకు ఈ ఆర్‌ఓబి కొత్త వంతెనను నిర్మించారు.మంత్రుల రాకసందర్బంగా దేవరకద్రలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**దేవరకద్రలో ఘనంగా రోడ్డుషో..**

దేవరకద్ర ఆర్‌ఓబి వంతెనను ప్రారంభించిన తరువాత అక్కడి నుండి పాతబస్టాండు,కొత్తబస్టాండుల మీదుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు రోడ్డు భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డితో పాటు జిల్లా మంత్రి శ్రీనివాస్‌గౌడ్,యంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి,జడ్పీ చైర్మెన్ స్వర్ణసుధాకర్‌రెడ్డిలతో కలసి ఎమ్మెల్యే ఆల వె ంకటేశ్వర్‌రెడ్డి పెద్దఎత్తున రోడ్డుషో నిర్వహించారు. కొత్తగా నిర్మించిన ఆర్‌ఓబి వంతెనపై నుండి ఈ రోడ్డుషో కొనసాగింది. ఈ రోడ్డుషోకు మంచి స్పందన లభించింది.పార్టీ నాయకులు,కార్యకర్తలు అడగడున నీరాజనాలు పలికారు.దారి పొడువున వారికి ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా నిర్వహించిన పలు సాంస్కృతిక ఆటపాటలు చూపరులను ఎంతగానో ఆకట్టుకొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి,జిల్లా కలెక్టర్ రవినాయక్,ఎస్పీ నరసింహ్మ, జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్,యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్,మార్కెట్ చైర్మెన్ విజయ వెంకటేశ్,పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్,నరేందర్‌రెడ్డి,మాజీ యంపీటీసి ఉస్కిళ్ళ వెంకట్రాములు,వీరప్పయ్య దేవస్థానంచైర్మెన్‌శివానంద్,భాస్కర్‌రెడ్డి, బండ హన్మిరెడ్డి,కొండశ్రీనివాస్‌రెడ్డి,రాధాకృష్ణలతోపాటు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



దేవరకద్రలో ఆర్‌ఓబి వంతెనను ప్రారంభిస్తున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

**డోలు కొట్టిన ఎమ్మెల్యే ఆల..**

దేవరకద్ర ఆర్‌ఓబి వంతెన ప్రారంభం సందర్బంగా నిర్వహించిన రోడ్డుషోలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కాసేపు డోలు కొట్టి కార్యకర్తలను ఉషారేకెత్తించారు. దేవరకద్ర పీఏసిఎస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డితో కలసి ఆయన ఈ డోలు కొట్టారు.పార్టీ కార్యకర్తలు సంబ రపడ్డారు.

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రులు**

దేవరకద్రలో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అధ్వర్యంలో రోడ్డు భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డితో పాటు జిల్లా మంత్రి శ్రీనివాస్‌గౌడ్,యంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి,జడ్పీచైర్మెన్ స్వర్ణసుధాకర్‌రెడ్డిలు ప్రారంభించారు.ఈ సందర్బంగా కార్యక్రమానికి వచ్చిన ఆహుతులకు ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.అలాగే ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి,జిల్లా కలెక్టర్ రవినాయక్,ఎస్పీ నరసింహ్మాలను కూడ ఆయన సన్మానించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే ఆలను కూడ మంత్రులు అభినందించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆల మంత్రుల సమక్షంలో మొదటిసారి సంతకం చేసి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్,యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్,మార్కెట్ చైర్మెన్ విజయ వెంకటేశ్,పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్,నరేందర్‌రెడ్డి,మాజీ యంపీటీసి ఉస్కిళ్ళ వెంకట్రాములు,వీరప్పయ్య దేవస్థానం చైర్మెన్‌శివానంద్, భాస్కర్‌రెడ్డి,బండ హన్మిరెడ్డి,కొండ శ్రీనివాస్‌రెడ్డి,రాధాకృష్ణలతో పాటు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



దేవరకద్రలో బీఆర్ఎస్ రోడ్డుషోలో మంత్రులు,ఎంపి ,ఎమ్మెల్యే

**జెండా ఊపి వాహనాల రాకపోకలను ప్రారంభించిన మంత్రులు**

వంతెన ప్రారంభోత్సవం సందర్బంగా సోమవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అధ్వర్యంలో రోడ్డుభవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డితో పాటు జిల్లా మంత్రి శ్రీనివాస్ గౌడ్,యంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి,జడ్పీచైర్మెన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి,ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి జెండా ఊపి వాహనాల రాకపో కలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్‌నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి



ఎమ్మెల్యే ఆలను అభినందిస్తున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి



జెండా ఊపి వాహనాల రాకపోకలను ప్రారంభిస్తున్న మంత్రులు

## తాగునీటికి ఇబ్బందులు రానీయొద్దు..

**ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురండి**

**మిషన్ భగీరథ అధికారులతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమీక్ష**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 08 ప్రభాతవార్త :** ప్రస్తుతం వేసవి దృష్ట్యా తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు రావద్దని అందుకు తగిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో మిషన్ భగీరథ అధికారులతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమీక్ష నిర్వహించారు. వేసవికాలంలో ప్రజలకు మంచినీటి సమస్య ఉండకుండా చూడాలని అధికారులకు సూచించారు. లీకేజీసమస్య ఎక్కడ ఉన్న వెంటనే సరిచేయాలన్నారు. 100శాతం పైప్‌లైన్, ప్రతి ఇంటికి నల్లా బిగించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఏమైనా ఇబ్బంది ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఎలాంటి సమస్య ఉన్న వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, జడ్చర్ల మార్కెట్ కమిటి చైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పిట్టల మురళి, మిషన్ భగీరథ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

## భూముల సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలి..

**నారాయణపేట ప్రతినిధి, మే 08 ప్రభాతవార్త :** భూముల సమస్యల పరిష్కారానికి ధరణి పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష అన్నారు. సోమవారం ప్రజావాణి హాలులో పలు సమస్యలపై ఆర్జీదారుల నుండి దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్బంగా ఆర్జీదారులతో కలెక్టర్ మాట్లాడుతూ భూములకు సంబంధించిన మార్పులు, చేర్పులు తదితర అంశాలకు సంబంధించిన సమస్యలపై ధరణి పోర్టల్‌లో మీసేవా కేంద్రాల నుండి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఉత్తర్వులు, నిబంధనల మేరకు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.ఈ ప్రజావాణిలో భూసమస్యలు,దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు, తదితర సమస్యలపై కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మున్సిపల్ కమిషనర్ సునిత, జిల్లా పంచాయతీ అధికారి మురళి, కలెక్టరేట్ పరిపాలనాధికారి నర్సింగ్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

## ప్రజావాణిలో వినతులు స్వీకరించిన అదనపు కలెక్టర్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 08 ప్రభాతవార్త :** ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను జాప్యం చేయకుండా పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్దనుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదులు ఎప్పటికప్పుడే పరిష్కరించాలని,కిందిస్థాయిలో కూడా ఫిర్యాదులు అదేవిధంగా పరిష్కరిస్తే ఫిర్యాదుదారులు వారి సమస్యల పరిష్కారానికి కార్యాలయాల చుట్టు తిరగాల్సిన అవసరం లేదని అన్నారు. ఫిర్యాదుల పరిష్కారంపై ఎక్కువగా దృష్టి సారించి వారికి విషయాన్ని తెలియజేయాలని అన్నారు. అదేవిధంగా మండల స్థాయిలో ఫిర్యాదుల పరిష్కారంపై మండల స్థాయి అధికారులు దృష్టి సారించాలని చెప్పారు.ఈ సోమవారం సైతం ఎప్పటిలాగే భూములకు సంబంధించిన ఫిర్యాదులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు సంబంధించిన ఫిర్యాదులు తదితర ఫిర్యాదులు వచ్చాయి. డిఆర్‌డిఓ యాదయ్య, జడ్పీ సీఈఓ జ్యోతి, ఆర్డీఓ అనిల్‌కుమార్, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.

# సర్వాంగ సుందరంగా ముస్తాబైన మహబూబ్‌నగర్

**జూన్ 2న అప్పన్నపల్లి రెండో ఆర్‌ఓబిని ప్రారంభిస్తాం**

**మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కృషివల్లే ఈ అభివృద్ధి**

**రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 08 ప్రభాతవార్త :** ఒకప్పుడు మహబూబ్‌నగర్‌లో ఇరుకు రోడ్లతో తీవ్ర ఇబ్బందులు ఉండేవని రాకపోకలు స్తంభించి ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడేవని శ్రీనివాస్‌గౌడ్ ఎమ్మెల్యే, మంత్రి అయిన తర్వాత జడ్చర్ల నుంచి నాలుగు లైన్ల రహదారి ఏర్పాటు చేయడం, జంక్షన్ల అభివృద్ధి, మహబూబ్‌నగర్ పట్టణం మొత్తం సర్వాంగ సుందరంగా అయిందని రాష్ట్ర రహదారులు, భవనాలు గృహనిర్మాణ శాఖమంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభానికి వెళ్తూ మధ్యలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఆర్‌అండ్‌బి ద్వారా చేపట్టిన పలు కార్యక్రమాలను మంత్రి తనిఖీ చేశారు. ముందుగా అప్పన్నపల్లి రెండవ రైల్వే ఓవర్ బ్రిడ్జిని పరిశీలిస్తూ కేవలం 12 నెలల్లోనే దీనిని పూర్తి చేయడం పట్ల రాష్ట్ర మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ కృషి, పట్టుదల అర్థమవుతుందని అన్నారు. అనంతరం ఆర్‌అండ్‌బి చౌరస్తాలో జంక్షన్ అభివృద్ధి పనులను సైతం మంత్రి తనిఖీ చేశారు. అశోక్ థియేటర్ చౌరస్తాలో చేపట్టిన రెహమానియా బ్రిడ్జి పనులు తనిఖీ చేసిన అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అప్పన్నపల్లి మొదటి ఆర్‌ఓబిని 12 సంవత్సరాలలో నిర్మించగా 2వ ఆర్‌ఓబిని కేవలం 12 నెలల్లో నిర్మించడం పట్ల ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇలాంటి బ్రిడ్జిని నిర్మించేందుకు కనీసం 3సంవత్సరాలు అయినా పడుతుందని, అలాంటిది వేగవంతంగా నిర్మాణం పూర్తిచేయడం పట్ల మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను అభినందించారు. జూన్2నలోగా ఈ బ్రిడ్జి నిర్మాణం పనులను పూర్తి చేసి ఆర్‌ఓబిని ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అంతేకాక రహమానియా బ్రిడ్జిని కూడా సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిందిగా ఆయన కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని రోడ్ల విస్తరణ విషయంలో ప్రజలను ఒప్పించి మెప్పించి సింగిల్‌లేని రోడ్లను ఫోర్ రోడ్లుగా మార్చిన ఘనత శ్రీనివాస్‌గౌడ్‌కే దక్కుతుందన్నారు. ఉద్యమ సమయంలో తాను మహబూబ్‌నగర్ వచ్చానని అప్పుడు ఇక్కడ సింగిల్ లైన్ రోడ్లు ఉండేవని తిరిగి ఎమ్మెల్యే అయ్యాక వస్తే డబుల్ రోడ్డుగా రూపుదిద్దుకున్నాయని, ఇప్పుడు మంత్రి అయ్యాక వస్తే ఫోర్‌లేన్‌గా మారాయని ఈ క్రెడిట్ అంతా మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కి దక్కుతుందన్నారు. ఆయన పట్టుదల కృషి వల్లే ఇది సాధ్యమైందన్నారు.



అప్పన్నపల్లి వద్ద పనులను పరిశీలిస్తున్న మంత్రులు



ఆశోక్ టాకిస్ దగ్గర నాల పనులను పరిశీలిస్తున్న దృశ్యం

**ఒకప్పుడు వలస కూలీల అడ్డా...ఇప్పుడు ఉపాధికి చిరునామా**

**రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్**

గతంలో జడ్చర్ల నుండి మహబూబ్‌నగర్‌కు సింగిల్ లేని రోడ్డు మాత్రమే ఉండడం వల్ల ట్రాఫిక్ జాములు అయ్యి గంటల తరబడి వాహనాలు నిలిచిపోయేవని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ గుర్తు చేశారు. ఇరుకు రోడ్డు కావడం వల్ల అనేకమంది రోగులు మార్గ మధ్యలోనే మృత్యువాత పడ్డారని అన్నారు. మొదటి ఆర్‌ఓబి నిర్మాణానికి 12 ఏళ్లు పడితే రెండో ఆర్‌ఓబిని కేవలం 12 నెలల్లో పూర్తి చేశామని తెలిపారు. రైల్వేశాఖ ఆధ్వర్యంలో నిర్మించాల్సిన గడ్డర్లు ఆలస్యం అవడం వల్లనే దాదాపు 4 నెలల అదనపు సమయం పడుతోందని అన్నారు. పాలమూరు జిల్లాలో అన్ని రకాల సౌకర్యాలను, అన్ని వర్గాల వారికి ఏర్పాటు చేయడం, ఇప్పుడు పాలమూరుకే వలస వచ్చే విధంగా తీర్చిదిద్దామని అన్నారు. ఒకప్పుడు పేదరికం వలసలకు మారుపేరుగా నిలిచిన జిల్లా ఇప్పుడు అపారమైన అవకాశాలకు నిలయంగా మారిందన్నారు. నెల రోజుల్లో అప్పన్నపల్లి రెండవ ఆర్‌ఓబిని పూర్తిచేసి ప్రారంభించేందుకు ఆర్‌అండ్‌బి శాఖ మంత్రి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం సంతోషమని, జిల్లాలో గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణం వరకు ఉన్న ఆర్‌అండ్‌బి రహదారులు, ఇతర పనులను సైతం త్వరలోనే పూర్తి చేసుకుని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన వెల్లడించారు. మహబూబ్‌నగర్‌లో ఆర్‌అండ్‌బి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు నాణ్యతగా ఉన్నాయని సంబంధిత మంత్రి పేర్కొనడం సంతోషాన్నిస్తుందన్నారు. మహబూబ్‌నగర్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ జి. రవినాయక్, అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, మున్సిపల్ చైర్మన్ కెసి నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు సాయంత్రంలోగా విధుల్లో చేరాలి..!

**లేదంటే జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ రద్దు చేస్తాం**

**రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెల్లడించిన మహబూబ్‌నగర్ కలెక్టర్ జి. రవినాయక్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 08 ప్రభతవార్త :** జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మే 9 మంగళవారం సాయంత్రం 5 గం.లలోగా విధులలో చేరాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ జి. రవినాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వమే 9న మంగళవారం సాయంత్రం 5 గం.లలోగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విధులలో చేరాలని నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ అగ్రిమెంట్ బాండ్‌ను ఉల్లంఘిస్తూ యూనియన్‌గా ఏర్పడి తన సర్వీస్ రెగ్యులరైజేషన్ డిమాండ్‌తో ఏప్రిల్ 28,2023 నుండి సమ్మెకు దిగినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఏ సేవా సంఘం, సంస్థ,సంఘంలో చేరను అని ముందే అగ్రిమెంట్ బార్ మీద సంతకం చేసి ఇచ్చారని, అలాగే జూనియర్ పంచాయతీ కార్యదర్శిగా రెగ్యులర్ ప్రాతిపదికన నియమించడానికి తనకు ఎలాంటి దావా లేదా హక్కు ఉండదని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రాసి ఇచ్చారని తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగి సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రభుత్వం నియమించిన కమిటి ద్వారా వారి పనితీరు అంచనా, మూల్యాంకనానికి లోబడి ఉంటుందని, పనితీరు సంతృప్తికరంగా ఉన్నట్లు గుర్తించిన వారిని మాత్రమే క్రమబద్ధీకరణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వాస్తవాలు అందరికి తెలిసినప్పటికి వీరందరు ఒక యూనియన్‌గా ఏర్పడి 28 ఏప్రిల్, 2023 నుండి చట్ట విరుద్ధంగా సమ్మె చేస్తున్నారని, చివరి అవకాశంగా, మే 9వ తేదీ మంగళవారం సాయంత్రం 5 గం.లలోగా అందరూ విధుల్లో చేరేందుకు చివరి అవకాశం కల్పించిందని, ఒకవేళ 9 మే, 2023 సాయంత్రం 5 గం.లలోగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు డ్యూటీలో చేరడంలో విఫలమైతే వారి సేవలు రద్దు చేయబడతాయని ప్రకటనలో పేర్కొన్నారు.

## చెరువులో పడి ముగ్గురు అక్కాచెల్లెల్లు మృతి..!

**చిన్నారులంతా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులే.. శోకసంద్రంలో తాటిపాముల గ్రామం..**

**వనపర్తి ప్రతినిధి,మే 08 ప్రభతవార్త :** వనపర్తి జిల్లా శ్రీరంగపురం మండలం తాటిపాముల గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. బట్టలు ఉతకడానికి వెళ్లి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కా చెల్లెలు మృతి చెందిన సంఘటన సోమ వారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామంలోని వీరసముద్రం చెరువు వద్దకు బట్టలు ఉతికేందుకు ముగ్గురు బాలికలు వెళ్లారు. ఈ సమయంలో చెరువు లోతు ఎక్కువగా ఉండటాన్ని గమనించలేదు.చెరువులో దిగడంతో నీటమునిగి చనిపోయారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారు. తాటిపాముల గ్రామానికి చెందిన హరిజన్ గంధం కురుమన్న గంధం భాగ్యమ్మ దంపతులకు నలుగురు కుమార్తెలు ఒక కుమారుడు వీరిలో ముగ్గురు కుమార్తెలు బట్టలు ఉతకడానికి వెళ్లి తిరుపతమ్మ (12), సంధ్య (9), దీపిక (7)లుగా గుర్తించారు. బాలికల మృతితో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తుల గాలింపుతో కొద్ది సేపటికే వారి మృతదేహాలు లభ్యం కావడం జరిగింది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆడపిల్లలు చెరువులో పడి మృతి చెందడంపై గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. బంధువులు, గ్రామస్తులు బాలికల మృతిపై కన్నీటి పర్యంతం అవుతున్నారు. మృతి చెందిన చిన్నారులంతా తాటిపాముల గ్రామంలోని ప్రభుత్వ పాఠాలలో చదువుతున్నారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సంఘటన జరిగిన స్థలంలోనే పోస్టుమార్టం నిర్వహించడం జరిగింది. సమ్మర్ హాలిడేస్ నేపథ్యంలో పేరంట్స్ అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. సంఘటన స్థలంలో డీఎస్పీ ఆనంద్‌రెడ్డి, తహసిల్దార్ మురళిగౌడ్, ఎస్సై కెటి మల్లేష్, పోలీస్ సిబ్బంది, గ్రామ సర్పంచ్ సత్యంయాదవ్, ఎంపిటిసి పార్వతమ్మతో పాటు గ్రామ బిఆర్ఎస్ నాయకులు చిన్నారుల కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. గ్రామస్తులు, మండల ప్రజలు తదితరులున్నారు.



మృతదేహాలను పరిశీలిస్తున్న తహసిల్దార్ మురళిగౌడ్, గ్రామ సర్పంచ్ సత్యం యాదవ్

# ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

## ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం ఉండొద్దు : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల ప్రతినిధి,మే 08 ప్రభాతవార్త :** ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులకు, తహసిల్దార్‌లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ హాలులో ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్బంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ద్వారా 86 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో ఆసరా పెన్షన్‌కు సంబంధించి 3 దరఖాస్తులు, భూ సమస్యలపై 78 దరఖాస్తులు, భూసర్వేకు సంబంధించి 3 దరఖాస్తులు, ఇతర సమస్యలపై 2 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్బంగా ఆయా శాఖల జిల్లా అధికారులు సంబంధిత మండల అధికారులతో చర్చించి వారి పరిధిలోని దరఖాస్తులు పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మీ సేవలో సక్సేషన్ కింద దరఖాస్తు చేసుకోవాలని దరఖా స్తుదారుడికి వివరించారు. పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై ఫిర్యాదులను పరిశీలించి ఆయా మండలాల తహసిల్దార్‌లతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్, ఆర్డీఓ రాములు, ఏఓ యాదగిరి, సూపరింటెండెంట్ రాజు, మదన్‌మోహన్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరం ప్రారంభం



**ఉట్కూర్, మే 08 ప్రభాతవార్త:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉట్కూర్ పరిధిలోని పగిడిమారి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని మండల ఎంపిపి లక్ష్మి నారాయణరెడ్డి, జడ్పీటిసి అశోక్‌గౌడ్, సర్పంచ్ సులోచనమ్మ మురళీధర్ కంటి వెలుగు వైద్యాధికారి డా. భవాని ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్, పర్యవేక్షకులు నరసింహులు, ఆప్తోమెట్రిక్ జనార్ధన్, డీఈఓ కిరణ్‌రెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు సుజాత, మంజుల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి



పంచాయతీ కార్యదర్శులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, మే 08 ప్రభాతవార్త:** జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ సిబ్బందిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ 11 రోజుల నుంచి కల్వకుర్తి ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో దీక్షలు చేపట్టిన కార్యదర్శులను సోమవారం లంబాడీ హక్కుల పోరాట సమితి కార్యనిర్వహణ అధ్యక్షులు బాణావత్‌శంకర్‌నాయక్, పోచమ్మగడ్డతాండ సర్పంచ్ పంతుల నాయక్, నగరగడ్డ తాండ సర్పంచ్ దశరథ్‌నాయక్‌లు సంఘీభావం తెలిపి రూ.10వేలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎంతో కీలకమని, ప్రభుత్వం వారి హామీలను నేరవేర్చకపోవడం శోచనీయమని, వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్‌నాయక్, శ్రీనునాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## గార్లపాడును మండలం చేయాలని జెసికి వినతి



జెసికి వినతి పత్రం ఇస్తున్న మండల సాధన సమితి నేతలు

**కోయిల్‌కొండ,మే 08 ప్రభాతవార్త:** మండలంలోని గార్లపాడు గ్రామాన్ని నూతన మండలంగా ప్రకటించాలంటూ గత 100 రోజులకు పైగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదంటూ సోమవారం మండల సాధన సమితి నేతలు గార్లపాడు మండలం కోరుకునే గ్రామాల ప్రజలతో కలసి కలెక్టర్ కార్యాలయానికి పాదయాత్రగా బయలుదేరారు. గార్లపాడు గ్రామం నుంచి 20 కి.మీ.మేర పాదయాత్ర చేశారు. కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా మండల సాధన సమితి నేతలు రామునాయక్, వెంకటరామిరెడ్డిలు మాట్లాడుతూ పరిపాలనా సౌలభ్యం కోసం కోయిల్‌కొండను రెండు మండలాలుగా ప్రకటించాలంటూ వారు జెసికిచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిన్న మండలాలు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్న గార్లపాడు మండలం ఏర్పాటు విషయంలో ఎందుకు చిన్నచూపు చూడడం జరుగుతుందోనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల సాధన సమితి నేతలుజంగం ఆంజనేయులు,దమ్మాయపల్లి వెంకటేష్, ఊదరి రవి,చందునాయక్,దామాయపల్లిరాజు, అభంగపట్నం కృష్ణయ్య, పేటరాజు, పేట ఆంజనేయులు,కోవుల ఆంజనేయులు, అబ్దుల్ వసీం, ఆనంద్‌రెడ్డి, కె.దాసు నాయక్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ నాయకుడు ప్రశాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రశాంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**అమరచింత,మే 08 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కె.ప్రశాంత్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం అమరచింత మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు జుబేర్ అహ్మద్, విష్ణుయాదవ్‌ల ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి స్థానిక డిఎంఆర్ ప్రభుత్వ, ప్రయివేట్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మన్నాన్,అయూబ్, శంకర్,రాకీ, శ్రీకాంత్‌గౌడ్,రాము, రమేష్, పాల్గొన్నారు.

## యువసంఘర్షణ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**అమరచింత,మే 08 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగే యూత్ డిక్లరేషన్ యువ సంఘర్షణ సభకు అమరచింత, ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇవ్వడానికి ఏఐసిసి కార్యదర్శి ప్రియాంక గాంధి హామీ ఇస్తారని ఆయన తెలిపారు. అయూబ్‌ఖాన్, తులసిరాజు, మహిందర్‌రెడ్డి,అరుణ్‌కుమార్,శ్యాం,నాగునాయక్, విష్ణు, హన్మంతునాయక్, తౌఫిక్, శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

## నిరుపేద కుటుంబానికి అండగా ఎమ్మెల్యే



**మహ్మదాబాద్, మే 08 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గాదిర్యాల్ గ్రామ పంచాయతీలోని చికర్ల బండ తండా నివాసి కిష్టనాయక్ మరణించారు. అయితే ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి అందుబాటులో లేనందున సోమవారం గాదిర్యాల్ గ్రామ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి ద్వారా 5 వేలు ఖర్చుల నిమిత్తం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఎంపిటిసి కోట్ల రాములమ్మ, ఉపసర్పంచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో స్తంభంగా మీడియా

### ప్రభుత్వానికి, పేదలకు మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి




మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్

**గద్వాల ప్రతినిధి,మే 08 ప్రభాతవార్త:** ప్రభుత్వానికి, పేదలకు మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మావంతు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు.సోమవారం జోగులాంబ గద్వాల జిల్లాలోని అక్షయ బకెట్ హాల్లో టియుడబ్ల్యుజె (ఐజెయు) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా మహాసభకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలపడం, ప్రభుత్వానికి వారధిగా పని చేస్తున్నారని మీడియా అన్నది ప్రజాస్వామ్యంలో ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తుందని, మేజిస్ట్రేట్ ఎగ్జిక్యూటివ్ జుడిషియల్ అనే మూడు స్తంభాలుగా ఉంటే మీడియా నాలుగో స్తంభంగా ప్రజాస్వామ్యంలో ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. జిల్లాలో పత్రికా విలేఖరులు, పత్రికల ద్వారా జిల్లాలో జరిగే ప్రోగ్రామ్స్ అన్నింటిని ప్రజలకు సమాచారం ఇవ్వడం జరుగుతుందని, ప్రజల నుంచి వచ్చే సమస్యలను ప్రతిరోజు వాట్సాప్ ద్వారా సమాచారం ఇస్తున్నారని మీడియా విలేఖరులను అభినందించారు. మీడియ విలేఖరులకు ఎటువంటి సమస్యలు ఉన్నా మా దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరిస్తామని తెలిపారు. జిల్లా స్థాయిలో నియోజకవర్గంలో మండల స్థాయిలో ఉండే జర్నలిస్టులు వారి అనుభవం కలిగిన సర్టిఫికెట్లు తీసుకుని కమిటి ద్వారా అక్రిడేషన్ కార్డు, హెల్త్‌కార్డు బస్ పాస్‌లను జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఇండ్ల స్థలాలు కేటాయించడం కోసం అలంపూర్ నియోజకవర్గం గద్వాల నియోజకవర్గం శాసన సభ్యులతో మాట్లాడి ప్రభుత్వ భూమి ఉన్నచోట గుర్తిస్తామని తెలిపారు. జిల్లా మీడియా విలేఖరులందరూ లక్ష్యంగా ముందుకు సాగాలని, మావంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. డీఎస్పీ ఎన్‌సిహెచ్ రంగస్వామి మాట్లాడుతూ పత్రికా విలేఖరులు నాలుగో స్థంభం లాంటివారని న్యూస్ అనేది ప్రజలకు అధికారులకు తెలియపరిచేటటువంటి ముఖ్య వ్యక్తులని నేనే ఒక మీడియా, నేనే ఒక జర్నలిస్టు,మీరు అంటే భయం, ఎందుకంటే అబ్బా ఎందుకొచ్చాడు అనుకుంటారు, మీకు 2000 ఇస్తారా రూ. 3 వేలు ఇస్తారా మాకు తెలియదుకాని మీరు ప్రజలకు చాలా ముఖ్యం అందకే నాకు మీరు ఎంతో ఇష్టమని ఆయన కొనియాడారు. సిస్టంలో భయపడేది ఒక్క మీడియా వారికే, రాసేవారికి విశ్లేషణ లేకపోతే చాలా వ్యత్యాసం ఉంటుంది. ఇంతమంది జర్నలిస్టులు కలిసే అవకాశం ఆ దేవుడు ఇచ్చాడు. అందుకే నాకు చాలా ఆనందంగా ఉంది అని డిఎస్పీ హెచ్‌ఎన్‌సిహెచ్ రంగస్వామి అన్నారు. వార్త దినపత్రిక ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బ్యూరో కొండన్న మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలే పరిష్కార ధ్యేయంగా, మండల స్థాయిలో అక్రిడేషన్ కార్డు ఇవ్వాలని ఆరోగ్య పథకం జర్నలిస్టుల ప్రతి సమస్యపై పోరాడుతూ ఉన్న ఏకైక యూనియన్ మన టియుడబ్ల్యుజె (ఐజెయు) అని మొన్న కరోనా పాజిటివ్ అని తెలిస్తే ఆ వ్యక్తికి 25 వేలు ఇవ్వడం జరిగిందని, నేషనల్ ముందుకు తీసుకుపోతున్నారు. మనందరం ముందరుండి ముందుకు తీసుకుపోవాల్సిందిగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టియుబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ, కార్యవర్గ సభ్యులు గుడిపల్లి శ్రీనివాసులు, వెంకటేశ్వర్‌రావు, రవిందర్, జిల్లా కార్యదర్శి శ్యామ్, వార్త దినపత్రిక ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో కొండన్న, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల పత్రికా విలేఖరులు పాల్గొన్నారు.



మెమెంటో అందుకుంటున్న రిపోర్టర్ కొండన్న

# యువ సంఘర్షణ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



కల్వకుర్తి నుంచి సంఘర్షణ సభకు తరలివెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

**కల్వకుర్తి, మే 08 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో నిర్వహించిన యువ సంఘర్షణ సభకు ఏఐసీసీ నేత ప్రియాంగ గాంధీ ముఖ్య అతిథిగా హాజరై నిరుద్యోగులు మరియు యువత ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించనున్నారని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు విధి విధానాలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించనుండటంతో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్, పట్టణ అధ్య క్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. కల్వకుర్తి మండల పరిధిలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా కల్వకుర్తి పట్టణానికి చేరుకొని కల్వకుర్తి పట్టణం నుంచి హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఫల్యాల వల్లే యువతకు ఉపాధి అవకాశాలు దక్కడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ప్రతి సంవత్సరం ఉద్యోగ క్యాలెండర్‌ను విడుదల చేసి అదే విధంగా నియామకాలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. నిండు శాసనసభలో సీఎం కేసీఆర్ స్వయంగా1,67 లక్షల ఉద్యోగాలు ఖాళీలుఉన్నాయని ప్రకటించి సంవత్సరాలు గడుస్తున్న ఎందుకు నియామకాలు చేపట్టడం లేదన్నారు. ఉద్యోగుల ఆత్మహత్యలకు సీఎం కేసీఆర్ మరియు ప్రభుత్వమే కారణమన్నారు. నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. తరలి వెళ్లిన వారిలో కాంగ్రెస్ శ్రేణులు తదితరులు ఉన్నారు.

**వెల్దండలో:** ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో పాల్గొనే సభకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ ఆధ్వర్యంలో తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణుల వాహన శ్రేణిని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మోతిలాల్‌నాయక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలందరు వ్యతిరేకంగా ఉన్నారని, నిరుద్యోగ,యువత అకాంక్షలను బీఆర్ఎస్ ప్రభుత్వం నేరవేర్చలేకపోయిందని,మాయ మాటలతో ప్రభుత్వాన్ని నెట్టుకొస్తున్నారని ఆరోపించారు. సబ్బండ వర్గాల సంక్షేమ దిశగా గత కాంగ్రెస్ ప్రభుత్వ పనిచేసిందని,సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణగా చెప్పి అప్పుల తెలంగాణగామార్చారని బీఆర్ఎస్ ప్రభుత్వంపై దుయ్యబట్టారు. తరలివెళ్లిన వారిలోపర్వత్‌రెడ్డి, మట్ట వెంకటయ్యగౌడ్, శేఖర్, పుల్లయ్య, జోగయ్య, మధుసూదన్‌రెడ్డి, ఎర్ర శ్రీను, ముదిగొండ రమేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.



వెల్దండ నుంచి సంఘర్షణ సభకు తరలివెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

# రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు

### -నాగర్‌కర్నూల్ అడిషనల్ కలెక్టర్ ఎస్.మోతిలాల్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 08 ప్రభాతవార్త:** వీలైనంత ఎక్కువ మంది హామాలీలను ఏర్పాటు చేసుకొని లారీల నుంచి ధాన్యాన్ని త్వరగా దింపేందుకు చర్యలు తీసుకోవాలని రైస్ మిల్లర్లను జిల్లా అడిషనల్ కలెక్టర్ మోతిలాల్ సభావట్ ఆదేశించారు. సోమవారం నాగర్‌కర్నూల్ మండలంలోని చందుపట్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను అడిషనల్ కలెక్టర్ మోతిలాల్ అకస్మికంగా తనిఖీ చేశారు. రైస్ మిల్లర్లు ధాన్యం చేసి ఖాళీ చేసిన గన్నీ బ్యాగులకు వెంటనే సివిల్ సప్లయ్స్‌కు అందజేయాలని సూచించారు. రైతులు ఇబ్బందులకు గురి కాకుండా 48 గంటల్లో రైతులకు డబ్బులు చెల్లించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులను ఇబ్బందుల గురి చేస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎఫ్‌సీఐకి సీఎంఆర్ బియ్యాన్ని వెంటనే అందజేయాలనిఆయన ఆదేశించారు.రైతులు అధైర్యపడవద్దని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



రైస్ మిల్లర్లతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ మోతిలాల్

## కల్వకుర్తి కోర్టు నూతన జడ్జీగా కావ్య

**కల్వకుర్తి, మే 08 ప్రభాతవార్త:** కల్వకుర్తి కోర్టు జూనియర్ సివిల్ జడ్జీగా జె.కావ్య శనివారం బాధ్యతలు చేపట్టారు. న్యాయమూర్తి జె.కావ్య గతంలో నల్గొండ జిల్లాలోని నకిరేకల్ జూనియర్ కోర్టులో జడ్జీగా పని చేసి కల్వకుర్తికి బదిలీపై వచ్చారు. బదిలీపై వచ్చిన నూతన న్యాయమూర్తి జె.కావ్య కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాదులు బార్ అసోసియేషన్ భవన్‌లో శాలువాలతో ఘనంగాసన్మానించారు.అనంతరం న్యాయవాదులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేసుల పరిష్కారంలో న్యాయ వాదుల సహాయ సహకారాలు అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు వెంకట్‌రెడ్డి, చిందం కృష్ణయ్య, జీ.వెంకట్‌గౌడ్,ఎస్.వెంకటేష్, జె.లక్ష్మినారాయణ, నరేందర్‌రెడ్డి, లక్ష్మణ్ రాజ్, జయంత్ కుమార్, జమీల్ అహ్మెద్, ఎ.రాంగోపాల్, ఎస్.మల్లేష్, నాగరాజు, ఎ.మల్లేష్, శ్రీకాంత్ తదితరులు న్యాయవాదులు ఉన్నారు.



సవిల్ జడ్జీ జె.కావ్యను సన్మానిస్తున్న న్యాయవాదులు

## నయాబ్ తహసీల్దార్ బదిలీ



బదిలీ అయిన భీష్మనాయక్

**వంగూరు, మే 08 ప్రభాతవార్త:** వంగూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నయాబ్ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న భీష్మనాయక్ బదిలీపై కల్వకుర్తి ఆర్డీఓ కార్యాలయానికి బదిలీ అవుతున్నట్లు జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. భీష్మ నాయక్ స్థానంలో కల్వకుర్తి ఆర్డీఓ కార్యాలయంలో విధులు నిర్వ హిస్తున్న నయాబ్ తహసీల్దార్ వెంకటరమణ వంగూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో విధులు చేపట్టనున్నట్లు జిల్లా అధికారుల సమాచారం. ఇది ఇలా ఉంటే ఇటీవల జరిగిన ఏసీబీ దాడులు ఒక ఎత్తైతే...వంగూరు మండల తహసీల్దార్ కార్యాలయంపై ఏసీబీ నిఘా ఉందనే సమాచారం. దీంతో కొంత మంది అధికారులను బదిలీలు చేపట్టారు. ఎంతో అధికారులు నీతి, నిజాయితిని నమ్ముకొని ప్రభు త్వం అందిస్తున్న వేతనాలతో జీవనం గడుపుతుంటే మరికొంత మంది అధికారులు ప్రజలను పట్టి పీడిస్తూ సమస్యల పరిష్కారానికి కార్యా లయానికి వచ్చిన ప్రజలను, ప్రజలతో దండుకుంటూ ఆస్తులు కూడ గట్టుకుంటున్నారనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. గతంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉన్నతాధికారుల సమావే శంలో కొంత మంది అవినీతికి పాల్పడుతున్న అధికారులను గుర్తించి హెచ్చరికలు జారీ చేసినప్పటికి వారి పనితీరు మార్చుకోకపోవడంతోనే ఈ బదిలీలు చేపట్టారనే విశ్వసనీయ సమాచారం.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ ధరలు

**దేవరకద్ర,మే 08 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు సోమవారం 1958 కింటాళ్ళ సోన ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2146 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1406 ధర పలికింది.అలాగే 131 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ హంస ధాన్యానికి అత్యధికంగా రూ.1800 ధర పలికింది. అలాగే అతితక్కువగా రూ.1402 ధర పలికింది.అలాగే 7 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ ఆముదాలకు అత్యధికంగా రూ.5379 ధర పలికింది.అలాగే అతితక్కువగా కూడ అంతే ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## ఐకెపి వివోఏల నిరవధిక సమ్మె



సమ్మెలో మాట్లాడుతున్న తెలుగు సత్తయ్య

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 08 ప్రభాతవార్త:** జడ్చర్ల మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో 22 రోజులుగా సమ్మె కొనసాగుతున్నది ఈ సందర్భంగా సోమవారం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య మాట్లాడుతూ 22 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి ఎలాంటి చలనం లేదు. వారి సమస్యలు పరిష్కరించాలని కనీస వేతనం 26000లు ఇవ్వాలని, 2013 నుండి అభయ హస్తం డబ్బులు, స్త్రీనిధి రుణాలు పావలా వడ్డి రుణాలు మంజూరు చేయాలని గడచిన తొమ్మిది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఆలకించే పరిస్థితిలో లేదన్నారు. హెల్త్‌కార్డులు, ఉద్యోగ భద్రత అర్హత కలిగిన వారికే సిసిలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామసంఘం లీడర్లు, మహిళా సంఘాల కార్యకర్తలు రమేష్, వాసియాబేగ,రమాదేవి, సరిత,స్వప్న, గోవిందమ్మ, రాములమ్మ, ప్రత్యూష, స్వాతి,జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్టుల వద్ద ముమ్మరంగా తనిఖీలు నిర్వహించాలి : అదనపు ఎస్పీ

**మక్తల్, మే 08 ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్రంలో 10 శాసనసభ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కృష్ణ బోర్డర్ చెక్‌పోస్టు చెగుంట చెక్‌పోస్టులను అదనపు ఎస్పీ (డిఎఆర్) నాగేంద్రుడు ఆకస్మికంగా తనిఖీ చేసి సరిహద్దుల్లో వచ్చిపోయే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ చెక్‌పోస్టులో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది, రెవెన్యూ అధికారులు అందరు అప్రమత్తంగా ఉండాలని 24/7 విధులు నిర్వర్తిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస వాటి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని కర్ణాటక ఎన్నికల సందర్భంగా అక్రమంగా మద్యం, డబ్బు, చీరలు తదితర రవాణా జరక్కుండా చూడాలని తెలిపారు. చెక్‌పోస్టు దగ్గర పోలీసు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెక్‌పోస్టు దగ్గర ఉన్న పోలీస్ అధికారులు సిబ్బంది అవసరాలు భోజనం, నీరుమొదలగు వాటినిసమయానికి ఏర్పాటు చేయాలని ఎస్సైకు సూచించారు.పోలీస్ అధికారులు,సిబ్బంది, రెవెన్యూ, ఎక్సైజ్ అధికారులు ఉన్నారు.



చెక్‌పోస్టుల వద్ద తనిఖీ నిర్వహిస్తున్న దృశ్యం

## గార్లపహాడ్ మండల సాధనకు పాదయాత్ర

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 08 ప్రభాతవార్త :** గార్లపహాడ్ మండల సాధన కమిటి ఆధ్వర్యంలో గార్లపహాడ్ గేట్ నుండి మహబూబ్ నగర్ కలెక్టరేట్ వరకు 20 కి.మీ. పాదయాత్ర చేశారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా అదనపు కలెక్టర్ సీతారామారావు వినతి పత్రం అందజేశారు. 108 రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా ఇంత వరకు ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న మండలాలు చేయాలని ఓ వైపు ప్రభుత్వం చెబుతుంటే మా కోయిల్‌కొండ మండలం 44 గ్రామ పంచాయతీలతో పెద్ద మండలంగా కొనసాగుతుందన్నారు. ఇంకా విభజన జరగలేదని, 15 గ్రామాల ప్రజల అభిప్రాయం మేరకు గార్లపహాడ్‌ను మండలం చేయాలని మండల జెఎసి కన్వీనర్ రామునాయక్ తెలిపారు. ఈ పాదయాత్రలో రామునాయక్‌తో పాటు వెంకట్‌రామరెడ్డి, వెంకటేష్, రాజు, జంగం ఆంజనేయులు, శ్రీను నాయక్ పాల్గొన్నారు.




## సివిల్ ఫిర్యాదులను కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలి:గద్వాల జిల్లా ఎస్పీ కె.సృజన

**గద్వాల ప్రతినిధి,మే 08 ప్రభాతవార్త :** పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును చట్ట ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని సివిల్ వివాదాలు మాత్రం పోలీస్ స్టేషన్లలో పరిష్కరించబడవు అనే విషయాన్ని ఫిర్యాదుదారులు గ్రహించాలని జిల్లా ఎస్పీ కె.సృజన తెలిపారు. సోమవారం ప్రజావాణిలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చిన 18అర్జీలను జిల్లా ఎస్పీ స్వీకరించారు. వారి సమస్యలను విన్న జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులతో ప్రత్యక్షంగా వైర్‌లెస్ సెట్‌లో మాట్లాడి బాధితుల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, సునిశితమైన అంశాలకు సంబంధించిన ఫిర్యాదుల విషయంలో కౌన్సిలింగ్ నిర్వహించాలని, భూములకు సంబంధించిన ఎటువంటి ఫిర్యాదులు అయినా కోర్టు ద్వారానే పరిష్కరించుకునేలా ఫిర్యాదుదారులకు తెలియజేయాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదులలో భూవివాదాలకు సంబంధించి 6 ఫిర్యాదులు, భూమి విషయంలో ఇంటి మీదకు వచ్చి దౌర్జన్యం చేస్తున్నారని 2, జాబ్ ఇప్పిస్తామని డబ్బులు తీసుకుని మోసం చేశారని 1, సంతకం ఫోర్జరీ చేశారని 1, హత్యాయత్నంకు సంబంధించిన 1,పొలం గొడవలలో కులం పేరుతో దూషించారని 1, ఇతర అంశాలకు సంబంధించి 4 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు.




## గ్రూప్1 పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి,మే 08 ప్రభాతవార్త :** సోమవారం అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ జిల్లా కేంద్రంలోని గ్రూప్ 1 పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్ఫూర్తి డిగ్రీ కాలేజ్, ఎస్‌విఎస్ జూనియర్ కళాశాల, రవితేజ టాలెంట్ హైస్కూల్ పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. జిల్లా కేంద్రంలో మొత్తం 7 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించేందుకు అన్ని విధాలా సౌకర్యాలు సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలలో మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని, మౌలిక సదుపాయాల కల్పనలో ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అనంతరం మున్సిపల్ అధికారులతో కలిసి డంపింగ్ యార్డు పనులను పర్యవేక్షించారు. జిల్లా కేంద్రంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను త్వరగా పూర్తి చేయాలని హైద్రాబాద్ రోడ్డులో ఏర్పాటు చేస్తున్న పార్కును వైకుంఠధామం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పరిశీలన సందర్భంగా మున్సిపల్ కమిషనర్, డిటి నారాయణ, ఏఈ మహేష్, టిపిఓ కిరణ్, విద్యాశాఖ అధికారులు రాజేష్, యాదయ్యశెట్టి, రాజునాయక్ పాల్గొన్నారు.

## లాడ్జీలు, రైల్వే స్టేషన్‌లో తనిఖీలు నిర్వహించిన పోలీసులు

**నారాయణపేట ప్రతినిధి,మే 08 ప్రభాతవార్త :** జిల్లా పోలీస్ స్టేషన్ల పరిధిలో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, లాడ్జ్‌లను పోలీసు అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కర్ణాటక రాష్ట్రంలో ఎల్లుండి శాసనసభ ఎన్నికల సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో ఉన్న బస్టాండ్లలో, కృష్ణ రైల్వే స్టేషన్‌లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించి లగేజ్ బ్యాగులను, సంచుల సోదాలు నిర్వహించి లగేజ్ బ్యాగులను, సంచుల సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సీతయ్య మాట్లాడుతూ ఎల్లుండి కర్ణాటకలో ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రలోభపెట్టడానికి డబ్బు, మద్యం, విలువైన వస్తువులు ఆశచూపడం జరుగుతుందని అలాంటివి రవాణా జరగకుండా బస్టాండ్, రైల్వే స్టేషన్‌లో, లాడ్జిలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని లాడ్జిలలో ఎవరైనా కొత్త వ్యక్తులు షెల్టర్ తీసుకుంటున్నారా అనే కోణంలో వివరాలు సేకరించడం జరుగుతుందని సిఐ తెలిపారు. కార్యక్రమంలో మక్తల్ సిఐ సీతయ్య, ఎస్సైలు విజయభాస్కర్, పర్వతాలు, పోలీసులు పాల్గొన్నారు.


తనిఖీలు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

**కల్వకుర్తి, మే 08 ప్రభాతవార్త:** జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ సిబ్బందిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ 11 రోజుల నుంచి కల్వకుర్తి ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో దీక్షలు చేపట్టిన కార్య దర్శులను సోమవారం లంబాడీ హక్కుల పోరాట సమితి కార్యనిర్వహణ అధ్యక్షులు బాణావత్‌శంకర్‌నాయక్, పోచమ్మగడ్డతాండ సర్పంచ్ పంతుల నాయక్, నగరగడ్డ తాండ సర్పంచ్ దశరథ్‌నాయక్‌లు సంఘీభావం తెలిపి రూ.10వేలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎంతో కీలకమని, ప్రభుత్వం వారి హామీలను నేరవేర్చకపోవడం శోచనీయమని, వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్‌నాయక్, శ్రీనునాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆత్మబంధువుగా ఎంపిపి మెగారెడ్డి

### మోజర్ల, చిన్నమందడి గ్రామాల్లో రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం

**పెద్దమందడి,మే 08 ప్రభతవార్త :** వనపర్తి జిల్లాలోని ఆయా మండలాల్లో వివిధ ప్రమాదాల బారిన పడి మృతి చెందిన కుటుంబాలకు ఎంపిపి మెగారెడ్డి ఆత్మబంధువుగా నిలిచి ఆర్థిక సాయం అందిస్తున్నారు. పెద్దమందడి మండలం మోజర్ల గ్రామానికి చెందిన మద్దెల చెన్నయ్య నాగేశ్వరిల గారాలపట్టి అయినా చిన్నారి దివ్యశ్రీ 14 నెలల క్రితం జన్మించింది లివర్, క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఇటీవల చిన్నారి మృతి చెందడంతో ఆ విషయాన్ని తెలుసుకున్న పెద్దమందడి ఎంపిపి మెగారెడ్డి సోమవారం మోజర్ల గ్రామానికి వెళ్లి చిన్నారి తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు.పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సంతాపాన్ని ప్రకటించారు. అనంతరం మండలంలోని చిన్నమందడి గ్రామానికి చెందిన నంమెమోని కొండన్న (70) అనారోగ్యతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న టిఎంఆర్ యువసేన నాయకులు పెద్దమండి ఎంపిపి తూడి మెగారెడ్డికి సమాచారం ఇవ్వడంతో వారికి ప్రగాడ సంతాపం తెలుపుతూ దహన సంస్కారం నిమిత్తం రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని స్థానిక సర్పంచ్ డి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో మృతుని భార్య పెంటమ్మకు అందజేశారు. కార్యక్రమంలో ఎం. శేఖర్ నందమోని వెంకటన్న, ఎ. గోవిందు, పరశురాములు, మన్యం, కె. రాములు, సురేష్, కె.సురేష్‌గౌడ్, రమేష్, గోవిందు, మహేష్ పాల్గొన్నారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

# 70 ఏళ్ళ గత పాలనలో కుంటుపడిన అభివృద్ధి..!

-రోడ్లు భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
-వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో గెలిచేసీట్లలో దేవరకద్ర ఒకటి
-ఎమ్మెల్యే ఆల అంటే ముఖ్యమంత్రికి ఎనలేని ప్రేమ
-దేవరకద్రలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయసమ్మేళనం

**దేవరకద్ర,మే 08 ప్రభాతవార్త:** గత 70 ఏళ్ళ పాలనలో పాలమూరు జిల్లాలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని రోడ్డు భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు.గత పాలకుల పాలనలో కరువును తప్ప జిల్లా ప్రజలు ఇంకేమి చూడలేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు.దేవరకద్రలో సోమవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన మండల బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మంత్రి శ్రీనివాస్‌గౌడ్,యంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి,జడ్పీచైర్మెన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలతో కలిసి రోడ్డు భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రసంగించారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా జిల్లా ప్రజలు చాలా నష్టపోయారన్నారు.గతంలో ప్రజలు వలసలు తప్ప ఇంకేమి చూడలేదన్నారు.ఇక మీదట అలా జరిగే ప్రసక్తేలేదన్నారు. ప్రజాసంక్షేమానికి ముఖ్యమంత్రి నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీ అహర్నిషలు పాటుపడుతుందన్నారు.ఇటీవల రాష్ట్రంలో వచ్చిన ఇంటల్‌జెన్స్,సర్వే రిపోర్టులలో కార్యకర్తల్లో మంచి సంబందాలు పెట్టుకొంటున్న రాష్ట్రంలోని అతికొంతమంది వ్యక్తులలో ఎమ్మెల్యే ఆల కూడ ఒకరన్నారు.అలాగే ఇట్టి సర్వే రిపోర్టులో దేవరకద్ర నియోజకవర్గానికి సంబందించి బీఆర్ఎస్ పార్టీకి 65శాతం వచ్చిందన్నారు.నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలను ఎమ్మెల్యే ఆల కంటికి రెప్పలా చూసుకొంటున్నారన్నారు. అందుకే దేవరకద్ర నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా నిలిచిందన్నారు.వచ్చే ఎన్నికలలో రాష్ట్రంలో గెలిచే సీట్లలో దేవరకద్ర కూడ ఒకటన్నారు.ముఖ్యమంత్రి పై ఉన్న నమ్మకంతో నియోజకవర్గంలో గత ఎన్నికల్లో అత్యధికంగా యంపీటీసీలు,సర్పంచులు బీఆర్ఎస్ పార్టీ గెలిపించుకొందన్నారు.ఆ నమ్మకాన్ని అలాగే ఉంచుకోవాలన్నారు.దానికి తగ్గట్లు ప్రజలు ప్రభుత్వంపై పెట్టుకొన్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా మరింత అభివృద్ధి కొత్తపుంతులు తొక్కేలా నాతో పాటుసహచర యంత్రి శ్రీనివాస్‌గౌడ్ తీసుకొంటామన్నారు.ఎమ్మెల్యే ఆల చాలా మంచివ్యక్తి అన్నారు.రాష్ట్రంలో ఎప్పుడు గ్రామాలలో ఉండి పనులు చేసుకొనే అతికొద్ది ఎమ్మెల్యేలలో ఆల ఒకరన్నారు.అందుకే ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే ఆల అంటే ఎనలేని ప్రేమ అన్నారు.


దేవరకద్రలో ప్రసంగిస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి


ఆత్మీయసమ్మేళనానికి హాజరైన ప్రజలు

**ప్రజలను మోసం చేసిన గత పాలకులు:మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

గత పాలకులు ప్రజలను మోసం చేసి పబ్బం గడుపుకొన్నారని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు.70ఏళ్లు పాలించిన పాలకులు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమపథకాలను చూసి మన రాష్ట్ర పాలనను వేరే రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకొంటున్నాయన్నారు.ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుందన్నారు.ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్వేయమన్నారు.



**ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తా:ఎమ్మెల్యే ఆల**

దేవరకద్ర నియోజకవర్గ ప్రజలకోసం నిరంతరం శ్రమిస్తానని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ప్రజాసంక్షేమమే తన అభిమతమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశిర్వాదంతో ఇంత వరకు చాలా అభివృద్ధిపనులు చేయడం జరిగిందన్నారు.దీని వెనుక మంత్రుల సహకారం కూడ చాలా ఉందన్నారు. ఇక మీదట కూడ అభివృద్ధి నిరంతరంగా జరుగుతూనే ఉంటుందన్నారు. కర్వెన నుండి కోయిల్‌సాగర్‌కు సాగు నీటిని అందించాలని నిర్ణయించుకొన్నామన్నారు.రైతులకు ఎప్పుడు పుష్కలంగా సాగునీటిని అందించాలన్నదే బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్దేశ్యమన్నారు.ఇంతవరకు నియోజకవర్గంలో 1400 డబుల్‌బెడ్‌రూంలను ముఖ్యమంత్రి ఇవ్వడం జరిగిందన్నారు.అవి పూర్తవుతున్న తరుణంలో ఇంకా 1100వందల డబుల్‌బెడ్‌రూంలు ఇచ్చినందుకు మంత్రి ప్రశాంత్‌రెడ్డికి ఎమ్మెల్యే ఆల కృతజ్ఞతలు తెలిపారు.అలాగే యంపీ మన్నెశ్రీనివాస్‌రెడ్డి,జడ్పీచైర్మెన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి,ఎమ్మెల్సీ కసిరెడ్డినారాయణరెడ్డిలు కూడ ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ టీసీ అన్నపూర్ణ శ్రీకాంత్,యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్,మార్కెట్ చైర్మెన్ విజయవెంకటేశ్, మూడాసభ్యుడు కర్ణంరాజు,పార్టీ పట్టణఅధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్, నరేందర్‌రెడ్డి,హర్షవర్దన్‌రెడ్డి,మాజీ యంపీటీసి ఉస్కిళ్ళ వెంకట్రాములు,వీరప్పయ్య దేవస్థానం చైర్మెన్‌శివానంద్,కొండ భాస్కర్‌రెడ్డి,బండ హన్మిరెడ్డి,కొండ శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మలశేఖర్‌రెడ్డి, కిష్టన్న,సర్పంచులు సక్కరి అంజనేయులు, శివరాజ్,యుగేందర్‌రెడ్డి,శ్యాంసుందర్‌రెడ్డి, యూత్ నాయకులు రాధాకృష్ణ,జకీ, చల్మారెడ్డి,యేగేందర్‌రెడ్డిలతో పాటు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# విత్తనపత్తి పంటకు వెంటనే పేమెంట్ చేయాలి

**ఫెయిల్ అయిన విత్తన పత్తికి రీ శాంపుల్ నిర్వహించాలి : నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్‌రంజిత్‌కుమార్**

**గద్వాల ప్రతినిధి, మే 08 ప్రభాతవార్త:** గద్వాల జిల్లాలో 2022,23 విత్తన పత్తికి సంబంధించిన పేమెంట్‌ను ఆయా కంపెనీలు ఇచ్చి న కూడా, ఇప్పటిదాకా ఆర్గనైజర్లు రైతులకు ఇవ్వడం లేదని,పంట పండించిన కాలం నుంచి పేమెంట్ ఇచ్చేవరకు సంవత్సరం వరకు చెల్లించకుండా, కంపెనీలు ఇచ్చిన అడ్వాన్సు పై సంవత్సరం వరకు వడ్డీలు మోపుతూ రైతులను దోపిడికి గురి చేస్తున్న ఆర్గనైజర్లపై వ్యవసాయ శాఖ అధికారులు, కలెక్టర్ తగిన చర్య తీసుకోవాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో గొంగళ్ల రంజిత్‌కుమార్ అన్నారు. రైతులు ఏ పంటను పండించిన ఆరు నెలల లోపల పేమెంట్ వస్తే, ఒక విత్తనపత్తి విషయంలో సంవత్సరం వరకు పేమెంట్‌ను రైతులకు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని డిసెంబర్‌లో ఆర్గనైజర్ల చేతికి పంటను ఇచ్చి తదనంతరం జిఓటి పరీక్షలు నిర్వహించడానికి 80 నుండి 90 రోజులలోపు సమయం పడితే మరి ఎందుకు జులై దాకా పేమెంట్లు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. కాబట్టి విత్తన పత్తి రైతులకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ మొదటి వారంలోగా పేమెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ఫెయిల్ అయిన విత్తన పత్తికి రీ శాంపుల్ నిర్వహించాలని, ఫెయిల్ అయిన విత్తనపత్తి విషయంలో పారదర్శకత ఉండాలని ఫెయిల్ అయిన వివరాలను ఆయా కంపెనీలు నేరుగా రైతుకు తెలియజేయడమే కాకుండా అవసరమైతే ఆయా కంపెనీలు నేరుగా రైతులను విత్తన పత్తి శాంపుల్ నిర్వహించే కంపెనీల ప్లాంట్లకు తీసుకెళ్లి చూపించాలని అన్నారు. ఈ సందర్భంగా రైతులకు కూడా శాంపిల్ ప్యాకెట్లను శాంపిల్ చిట్టీలను భద్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, నాయకులు మునెప్ప, గోపాల్, జగదీష్, మీసాల కృష్ణన్న, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రంజిత్‌కుమార్

## తాగునీటి కోసం నందిమల్ల గ్రామస్తుల రాస్తారోకో


జూరాల ప్రాజెక్టు రోడ్డుపై నందిమల్ల గ్రామస్తులు, ఆందోళన కారులతో మాట్లాడుతున్న ఎస్సై



**అమరచింత,మే 08 ప్రభాతవార్త:** గత 8 రోజులుగా త్రాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని తక్షణే అధికారులు నందిమల్ల గ్రామానికి తాగునీరు అందించాలని నందిమల్ల గ్రామ ఎంపిటిసి హన్మంతు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం అమరచింత మండల పరిధిలోని నందిమల్ల గ్రామస్తులు జూరాల ప్రాజెక్టు రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిజెపి దగ్గర ఉన్న సత్యసాయి వాటర్ పంపును మిషన్ భగీరథలో విలీ నం చేసినప్పటి నుండి త్రాగునీరు రావడం లేదని అలాగే మోటార్ల రిపేరు అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. పంప్‌హౌజ్‌లో ఉన్న ఫిల్టర్ బెడ్ 30 సంవత్సరాల క్రితం నుండి కొనసాగుతున్నాయని మోటార్ పాతవి ఉండడం వల్ల రిపేర్లు అవుతు న్నాయని దీంతో 12 గ్రామాల ప్రజలకు త్రాగునీరు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆందోళన చేస్తున్న గ్రామస్తుల దగ్గరకుఎస్సై నాగేశ్వరనా యుడు చేరుకుని ఎఈ, డీఈలతోఫోన్‌లో మాట్లాడారు. సమస్యను పరి ష్కరిస్తామనిహామీ ఇవ్వడంతో ఆందోళనవిరమించారు.కార్యక్రమంలో మునెప్ప, వెంకటేష్, వెన్నెల, ఆశన్న, ఆంజనేయులు,రంగన్న,రంగారెడ్డి,రాజు సునితలు ఉన్నారు.

## వయో వృద్ధులకు అండగా ఉంటాం : కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి,మే 08 ప్రభాతవార్త :** జిల్లాలోని అందరు వయోవృద్ధులను ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుకుంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.వయోవృద్ధులు తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆన్‌లైన్ వెబ్ పోర్టల్‌ను ఆయన తన చాంబర్‌లో ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న తల్లి దండ్రుల బాగోగులు చూసే బాధ్యత కన్న బిడ్డలపై ఉంటుందని చెప్పారు.తల్లిదండ్రుల పోషణను నిర్లక్ష్యం చేసే పిల్లలపై చట్టరిత్యా చర్య తీసుకుంటామని హెచ్చరించారు.తల్లిదండ్రుల పేరుమీద ఉన్న ఆస్తిని అక్రమంగా తమపేరు మీదరకు మార్చుకుని ఆ పిమ్మట తల్లిదండ్రులను పట్టించుకోని బిడ్డలపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ నేతృత్వంలో ప్రత్యేక ట్రిబ్యున ల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇబ్బందల్లో ఉన్న వయోవృద్ధులు నేరుగా ఆర్డీఓలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# చిల్లర రాజకీయాలు మానుకోండి

● శ్రీనివాస్‌గౌడ్ విమర్శించే స్థాయా నీది? ● మీడియా సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నేతల ఫైర్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 08 ప్రభతవార్త:** కాంగ్రెస్ పార్టీ నేతలు చిల్లర రాజకీయాలు మానుకోవాలని, మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను విమర్శించే స్థాయి జిఎంఆర్ నీకు ఎక్కడిదని డిఆర్ఎస్ నేతలు ఫైర్ అయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమవేశంలో వారు మాట్లాడారు. జిఎంఆర్ గతంలో తినడానికి తిండిలేని సమయంలో నీ గ్రామంలో నీ ఇంటిపక్క ఉన్న గిర్నిలో తోడు దొంగతనం చేసి ఆకలి తీర్చుకున్న దొంగవు నీవు మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను విమర్శించే స్థాయి నీది కాదు అని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో వెనుకడుగు వేయకుండా ముందుకు సాగుతూ వస్తూ ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజాసేవకు అంకితమైన శ్రీనివాస్ గౌడ్‌ను విమర్శించడం మంచిది కాదని బిఆర్ఎస్ నాయకుడు గోపాల్ యాదవ్ అభిప్రాయపడ్డారు. మున్సిపల్ చైర్మన్ నర్సింహులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో స్వేచ్ఛ ఉంది, గతంలో 14 రోజులకు ఒకసారి మంచినీరు వచ్చేది ఇప్పుడు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హయాంలో ప్రతిరోజు మంచినీరు వస్తుంది శీనన్న హయాంలో పాలమూరు ముందంజలో ఉందన్నారు. ఇన్నేళ్లు అధికారంలో ఉండి మహబూబ్‌నగర్‌కు చేసింది ఏమి లేదని, 70 ఏళ్ల అభివృద్ధిని 8 ఏండ్లలోనే చేసి చూపించిన శ్రీనివాస్‌గౌడ్‌ను విమర్శించడం మీ చేతగాని, దిగజారుడు రాజకీయానికి నిదర్శనం అన్నారు. హన్వాడ జములయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వచ్చిన తరువాత నౌకర్లుగా ఉన్నవారంతా నేడు యజమానులుగా మారారని పేర్కొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేతలు

# పెండింగ్ పనులు ఉండొద్దు

● నెలాఖరులోగా పూర్తి చేయాలి : మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి.రవినాయక్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే8 ప్రభతవార్త:** పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలన్నింటిని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ ఆదేశించారు. ముఖ్యంగా మహబూబ్ నగర్ పట్టణంలో ఇదివరకే చేపట్టి పురోగతిలో ఉన్న పనులన్నింటిని పూర్తి చేయాల్సిందిగా ఆయన జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అధికారుల సమ్మిళిత సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కె. తారకరామారావు జిల్లా సందర్శన సందర్భంగా పట్టణంలో చేపట్టిన కొన్ని పనులకు ప్రారంభోత్సవం,శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందని, ఇంకా వైకుంఠధామం, ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్, కళాభారతి తదితర పనులన్నింటిని ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కళాభారతి పనులను నెలాఖరులోపు పూర్తిచేసి జూన్ 2 అక్కడే అన్ని కార్యక్రమాలు నిర్వహించుకునేలాగా పూర్తి చేయాలని ఆదేశించారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల పనులు కొద్దిపాటి పెండింగ్‌లో ఉన్నాయని, అలాంటి వాటిని పూర్తి చేయడంపై అధికారులు దృష్టి సారించాల్సిందిగా ఆయన కోరారు. ఈ విషయంపై నోడల్ అధికారులతో పాటు, స్పెషల్ అధికారులు కూడా దృష్టి సారించాలన్నారు. మంజూరైన పనులన్ని ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో చేపట్టిన ఆరోగ్య ఉప కేంద్రాల భవనాల నిర్మాణం పూర్తి చేయాలని, అదేవిధంగా క్రిస్టియన్ భవన్, హాజ్‌హౌజ్, ఎంవిఎస్ డిగ్రీ కళాశాలలో చేపట్టిన స్టేడియం పనులు పూర్తి చేయడంపై ఇంజనీరింగ్ అధికారులు సంబంధిత శాఖల అధికారులు దృష్టి సారించాలన్నారు. ఇంకా ఎక్కడైనా ధ్యానం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లయితే తక్షణం ప్రారంభించాలన్నారు. ఆయిల్ పాం తోటల పెంపకానికి సంబంధించి రైతుల చేత డిడిలు చెల్లించేలా చూడాలని ఉద్యోనశాఖ అధికారిని ఆదేశించారు. ఈ ఆఫీస్‌లో ఎక్కువ రోజులు పెండింగలో ఉన్నఅన్ని ఫైళ్లను తక్షణమే క్లోజ్ చేయాలని చెప్పారు. గ్రామ పంచాయతీలలో వైకుంఠదామాలకు నీరు, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని డిపిఓను ఆదేశించారు. ఇంకా సమావేశంలో అర్బన్ హౌసింగ్, ఇతర అంశాలపై సమీక్షించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, జిల్లా అధికారులు సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్


పద్మశాలి భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## పద్మశాలి భవన నిర్మాణపనులకు శ్రీకారం

**జహీరాబాద్, మే 8, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంతో పాటు పట్టణ శివారులోని రంజోల్ గ్రామాల్లో 20 లక్షల ఎస్‌డిఎఫ్ నిధులతో పద్మశాలి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు సోమవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, నాయకులు వైజ్యనాథ్, డాక్టర్ చంద్రశేఖర్, మధరామ్‌రెడ్డి, సత్యం ముదిరాజ్, పద్మశాలి సంఘం అధ్యక్షులు రాంచెందర్, దోమల ప్రవీణ్, ఆత్మ డైరెక్టర్ కోట రమేష్, చాకలి వెంకట్, మంగలి తుల్జారాం, సంగ్రాం, నాగుల కృష్ణ, డిఈ దీప్చంద్ తదితరులు పాల్గొన్నారు.

## మామిడ్గిలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం


కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ చంద్రప్ప

**న్యాల్‌కల్, మే 8, ప్రభాతవార్త:** మండలంలోని మామిడ్గి గ్రామంలో సోమవారం కంటి వెలుగు రెండవ విడత శిబిరాన్ని సోమవారం గ్రామ సర్పంచ్ చంద్రప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రప్ప మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శరణయ్యస్వామి, ఎంపిటిసి సభ్యులు లక్ష్మి, నాయకులు తుక్కారెడ్డి, మాణిక్‌రెడ్డి, నర్సారెడ్డి, బి శివరాజ్, కె రమేష్, కె జాన్‌వెస్లీ, యేసప్ప, వైద్యులు డాక్టర్ శ్రీదేవి, ఎంపిహెచ్ఈఓ మల్కాపురం మల్లికార్జున్, ఎంపిహెచ్ఏ కె లలిత, డీఈఓ ఆర్ శామలత, ఆశావర్కుల్లు, అంగన్‌వాడి టీచపర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 22వ రోజుకు చేరిన విఓఏల సమ్మె


పుల్కల్‌లో సమ్మె చేస్తున్న విఓఏల దృశ్యం

**పుల్కల్, మే 8, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పుల్కల్‌లో విఓఏలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె సోమవారంతో 22వ రోజుకు చేరుకుంది. విఓఏలు చేస్తున్న సమ్మెకు సోమవారం ఆయా గ్రామాల సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు విఓఏల సమ్మెకు మద్దతు పలికారు. విఓఏల సమస్యలు పరిష్కారం అయ్యే వారకు తమ గ్రామాల్లో ఎలాంటి సమావేశాలు, పుస్తకాలు చెక్కులు ఇవ్వమని గ్రామైఖ్య సంఘాలు తేల్చిచెప్పడంతో పాటు ఏకగ్రీవ తీర్మానం చేసి ఏపిఎంకు అందచేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విఓఏల సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

## చిన్నారులను ఆశీర్వదించిన రాజు

**సదాశివపేట, మే 8, ప్రభాతవార్త:** నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు ఆశీర్వదించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో పులిమామిడి రాజు శుభకార్యక్రమాల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నాయకులు, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## ఆలయాల నిర్మాణాలకు రూ.1లక్ష విరాళం


ఆలయాల నిర్మాణాలకు ఆర్థిక సహాయం చేస్తున్న డిసిసిబి వైస్ చైర్మన్ దృశ్యం

**సదాశివపేట, మే 8, ప్రభాతవార్త:** మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో శ్రీ మల్లికార్జునస్వామి, బీరప్ప ఆలయాల నిర్మాణానికి డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం తన వంతుగా సోమవారం ఆర్థిక సహాయం అందచేశారు. సిద్దాపూర్ గ్రామానికి చేరుకుని ఆలయ నిర్మాణ కమటి బాధ్యులకు పట్నం మాణిక్యం 1 లక్ష రూపాయల విరాళాన్ని అందచేశారు.

## అభివృద్ధి పనులపై ఎంపిడిఓ సమీక్ష


పంచాయితీ కార్యదర్శులతో సమీక్షసమావేశం నిర్వహిస్తున్న ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి దృశ్యం

**న్యాల్‌కల్, మే 8, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై సోమవారం ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి పంచాయితీ కార్యదర్శులతో సమీక్షించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులతో పనులపై సమీక్షించి గ్రామాల్లో కొనసాగుతున్న పనులపై ఆరా తీశారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని పంచాయితీ కార్యదర్శులను ఎంపిడిఓ ఆదేశంచారు. కార్యక్రమంలో ఉపాధి హామి ఏపిఓ రంగారావు, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన సాయినాథ్

**సదాశివపేట, మే 8, ప్రభాతవార్త:** పట్టణంలోని బాలాజీ, దుర్గా ఫంక్షన్ హాల్‌లో సోమవారం జరిగిన శుభాకార్యాలలతో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్ పాల్గొన్నారు. నూతన వధువరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, గాండ్ల చిన్నాకర్, డాకూర్ అశోక్, బిఆర్ఎస్ యువత అధ్యక్షులు బిట్ల ప్రేమ్‌కుమార్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.


ప్రియాంక గాంధీ సభకు తరలివెళుతున్న కాంగ్రెస్ శ్రేణుల దృశ్యం


సరూర్‌నగర్ సభకు తరలుతున్న కాంగ్రెస్ శ్రేణులు


సదాశివపేటనుంచి ప్రియాంక గాంధీ సభకు తరలివెళుతున్న కాంగ్రెస్ నాయకులు


హైదరాబాద్‌కు తరలివెళ్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

# నిరుద్యోగ జంగ్ సైరన్ సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**రామచంద్రాపురం, మే 8, ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లోని సరూర్ నగర్‌లోని మైదా నంలో సోమవారం నిర్వహించిన జంగ్ సైరన్‌సభకు మండలంలోని ఆయా గ్రామా లకు చెందిన కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. నిరుద్యోగ జంగ్ సైరన్ సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ ముఖ్య అతిథిగా హాజరవుతున్న విషయం పాఠకులకు విధితమే. సభకు పటాన్‌చెరు నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో సభకు తరలినట్లు తెల్లాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు పర్సా శ్యామ్‌రావులు పేర్కొన్నారు. ఆయా గ్రామాల నాయకులు, కార్య కర్తలు కాంగ్రెస్ పార్టీకి, ప్రియాంక గాంధీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ తరలి వెళ్లారు. సభకు తరలివెళ్లిన వారిలో కౌన్సిలర్లు పావని రవీందర్, సరిత శ్రీనివా స్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు కల్పన శ్రీనివాస్, వాజిద్, నాయకులు భానూర్ మాధ వరెడ్డి, ప్రకాష్‌గౌడ్, సాయినాథ్‌రెడ్డి, గాండ్ల వినోద్, ప్రభు, నందుగౌడ్, హరీష్, నరసింహ, పెంటయ్య, రాములు తదితరులు ఉన్నారు.

**పాపన్నపేట నుంచి..**

**పాపన్నపేట, మే 8, ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లోని సరూర్‌నగర్‌లో సోమవారం కాంగ్రెస్ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ అధ్యక్షతన జరిగే నిరుద్యోగ జంగ్ సైరన్ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు సోమవారం పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. డిసిసి అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో పాపన్నపేట మండలంలోని ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. కార్యక్రమానికి తరలివెళ్లిన వారిలో నాయకులు ప్రభాకర్‌రెడ్డి, గోవింద్ నాయక్, రమేష్ గౌడ్, శ్రీకాంతప్ప, ఆకుల శ్రీనివాస్, జంగం సతీష్, విఠలాక్షప్ప తదితరులు ఉన్నారు.

**సదాశివపేట నుంచి..**

**సదాశివపేట, మే 8, ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లోని సరూర్‌నగర్‌లో సోమవారం కాంగ్రెస్ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ అధ్యక్షతన జరిగే నిరుద్యోగ జంగ్ సైరన్ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు సోమవారం పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. పార్టీ నాయకులు దిడిగి నాగేష్ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ రాయిపాటి రమేష్, పదాల ఆంజనేయులు, కళ్యాణ్ రాజు, పట్టణ మహిళా అధ్యక్షురాలు ఆకుల శోభ, లక్ష్మి, స్వరూప, ఇందిరా తదితరులు సభకు కాంగ్రెస్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తూ తరలివెళ్లారు.

**సోనియాగాంధీ వలనే తెలంగాణ సాధ్యమైంది**

**సిద్దిపేట రూరల్, మే 8, ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీని, నాయకులను విమర్శించేముందు కెటిఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు), కిసాన్ సెల్ జిల్లా కో-ఆర్డినేటర్ నాయిని నర్సింహా రెడ్డి హితవు పిలికారు. హైదారాబాద్ సరూర్‌నగర్ లో నిర్వహించిన యువ సంఘర్షణ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,నిరుద్యోగులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సోనియమ్మ దయవల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైన విషయం మరిచిపోవద్దన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు ముద్దం లక్ష్మి, గాజుద్దీన్, ఫయాజ్, నరసవ్వ, రజిత, పుల్లూరు కనకయ్య, బిక్షపతి, చంద్రశేఖర్, యాదగిరి, స్రవంతి పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## అంబేద్కర్ ఆశయాలను ముదుకు తీసుకుపోదాం

**-అంబేద్కర్ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే మాణిక్‌రావు**

జహీరాబాద్(మొగుడంపల్లి), మే 8, ప్రభావార్త: భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కలలు గన్న ఆశయాలను ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని గౌసాబాద్‌లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని, అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో సరిపెట్టుకోకుండా అంబేద్కర్ సూచించిన బాటలో పయనించాలని, సమాజ శ్రేయస్సే లక్ష్యంగా ప్రతి వ్యక్తి మసులు కోవాలని సూచించారు. మైనార్టీ కమీషన్ సభ్యులు మహ్మద్ తన్వీర్, జడ్పీటిసి సభ్యులు అరుణ మోహన్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ సంజీవరెడ్డి, బిఆర్ఎస్ జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, గ్రామ సర్పంచ్ బ్రహ్మానందారెడ్డి, సర్పంచ్‌లు ప్రసాద్, ఈశ్వర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు షకీల్, తుకారాం, జహీరాబాద్ నియోజకవర్గ అంబేద్కర్ భవన నిర్మాణం అధ్యక్షులు మొగులయ్య, రాంచందర్ భీంవంశీ, పోలీస్ ఆనంద్, దశరథ్, శ్రీనివాస్, సత్యం ముదిరాజ్, బాలరాజ్, బిజి సందీప్, సిద్దప్ప, శ్రీనివాస్, వైజనాథ్, అనితమ్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ ఏర్పాటు

**-బహుజన రాజకీయ సమితి జిల్లా అధ్యక్షులు బక్కప్ప**


సభ పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

**సదాశివపేట, మే 8, ప్రభాతవార్త:** బిసిలకు సరైన అవకాశాలు దక్కకుండా చేస్తున్న అగ్రవర్ణ పార్టీలకు గుణపాఠం చెప్పేందుకు సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేసినట్లు బహుజన రాజకీయ సమితి జిల్లా అధ్యక్షులు కోనాపూర్ బక్కప్ప పేర్కొన్నారు. బుధవారం ఉమ్మడి మెదక్ జిల్లాలో జరిగే సభను విజయవంతం చేయాలని సూచించారు. రానున్న శాసన సభ ఎన్నికల్లో బిసిలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ వారి వారి నియోజకవర్గాల్లో పోటీ చేసే విధంగా ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు వివరించారు. ఆయా పార్టీల్లో ఉన్న బిసి నాయకులు సామాజిక తెలంగాణ పొలిటికల్ పార్టీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, కృష్ణ, భాస్కర్, వెంకటేశం, మోహన్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రైలును తనిఖీ చేసిన పోలీసులు

**న్యాల్‌కల్, మే 8, ప్రభాతవార్త:** కర్ణాటకలో ఈ నెల 10వ తారీఖున శాసన సభ ఎన్నికలు జరుగునున్న సందర్భాన్ని పురస్కరించుకుని మండలం మీదుగా కర్ణాటకకు వెళుతున్న వాహనాలు, రైలును హద్నూర్ పోలీసులు సోమవారం తనిఖీ చేశారు. మండలంలోని మెటల్‌కుంట గ్రామ శివారులోని రైల్వే స్టేషన్ గుండా కర్ణాటకలోని బీదర్‌వైపు రైలు నడుస్తుంది. జహీరాబాద్ రూరల్ సోములు వెంకటేశం, ఎస్ఐ వినయ్‌కుమార్‌లు తమ సిబ్బందిలో రైల్లే స్టేషన్‌కు చేరుకుని ఆ సయంలో అటుగా వెళుతున్న రైలులో సిఐ, ఎస్ఐలు ప్రతి బోగీలో తనీఖీ చేశారు. ఇదిలా ఉండగా మండలంలోని కర్ణాటక సరిహద్దు హుసెల్లి గ్రామ శివారులో జహీరాబాద్-బీదర్ రోడ్డులో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టు గుండా బీదర్ వైపు వెళుతున్న వాహనాలు పోలీసులు తనిఖీలు నిర్వహించారు.


మిర్జాపూర్‌లో బొంబుగొండేశ్వర విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

## మిర్జాపూర్‌లో బొంబుగొండేశ్వర విగ్రహం ఏర్పాటు

**న్యాల్‌కల్, మే 8, ప్రభాతవార్త:** మండలంలోని మిర్జాపూర్(ఎన్)లో సోమవారం గొల్ల కుఉరుమల ఆరాధ్య దైవం, శివభక్తులు మహాత్మా శ్రీ బొంబుగొండేశ్వర విగ్రహాన్ని ఆవిష్కరించారు. గొల్ల కురుమల సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ముంగి గ్రామ శివారులోని శ్రీశ్రీశ్రీ ఆదిలక్ష్మి ఆశ్రమ పీఠాధిపతి దేవగిరి మహరాజ్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి బొంబుగొండేశ్వరుడిని స్మరిస్తూ విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎంఆర్ఎఫ్ కార్మిక సంఘం అధ్యక్షులు రాములు యాదవ్, న్యాయవాది శ్రీనివాస్ ఖన్నా, డిసిసి ఉపాధ్యక్షులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి, న్యాల్‌కల్ సొసైటీ చైర్మన్ సిద్దిలింగయ్యస్వామి, గ్రామ సర్పంచ్ మల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఒగ్గు బీర్‌గొండ, డివిజన్ పరిధిలోని న్యాల్‌కల్, జహీరాబాద్, ఝరాసంగం, మొగుడంపల్లి, కోహీర్, రాయికోడ్ మండలాల్లోని ఆయా గ్రామాల గొల్లకురుమ సంఘాల నాయకులు పి నర్సింలు, బీరప్ప, రవి, నర్సింహారాజ్, గొల్లకురుమలు, యాదవన కుల సంఘాల బాధ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మతతత్వ బిజెపి..కులతత్వ బిఎస్‌పిలతో తెలంగాణకు ఒరిగేదేమిలేదు

**బిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షులు : మహేష్**

**సిద్దిపేట రూరల్, మే 8, ప్రభాతవార్త :** మతతత్వ బిజెపి..కులతత్వ బిఎస్‌పిలతో తెలంగాణకు ఒరిగేదేమిలేదని..భారత సమసమాజ రాజ్యం..తెలంగాణ ప్రగతి పునర్ నిర్మాణం సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమవుతుందని జిల్లా బిఆర్ఎస్‌వి అధ్యక్షులు మెరుగు మహేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. డాక్టర్ బి.అర్.అంబేద్కర్ ఫోటోపెట్టుకుని ఉత్తరప్రదేశ్‌లో అధికారం చలాయించిన బిఎస్‌పి సైతం అంబేద్కర్ అశయాలను కొనసాగించలేకపోయిందన్నారు. దళితులు అర్థిక ప్రగతి సాధించాలని డాక్టర్ అంబేద్కర్ విశ్వసించినట్లు సిఎం కెసిఆర్ దళితబంధు పథకంతో దళితులకు ప్రయోజనం కల్పిస్తున్నారని తెలిపారు. అర్థికంగా వెనకబడి ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు లబ్ది చేకూరేలా కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్, అసరా పెన్షన్లు, డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించడం జరుగుతుందన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా పథకాలతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. సిఎం కెసిఆర్ ప్రభుత్వం విద్య రంగానికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. మతతత్వ బిజెపి, కుల తత్వ బిఎస్‌పి పన్నాగాలు కెసిఆర్ నేతృత్వంలోని తెలంగాణలో సాగవన్నారు. తెలంగాణకు భరోసా, భవిష్యత్తు సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో భారత రాష్ట్ర సమితి మాత్రమేనని తెలిపారు. సమావేశంలో బిఆర్ఎస్‌వి నాయకులు పయ్యావుల శ్యామ్, గరిపల్లి మహిపాల్‌గౌడ్, నరేష్, బండి శ్రీకాంత్, పర్శరాములు, గుజ్జ రాజు, బింగి మహేష్ తదితరులు పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న బిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షులు మహేష్


ఝరాసంగంలో సమ్మెలో పాల్గొన్న విఓఏల దృశ్యం

## ఝరాసంగంలో కొనసాగుతున్న విఓఏ సమ్మె

**ఝరాసంగం, మే 8, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో విఓఏలు చేపడుతున్న నిరవధిక సమ్మె సోమవారంతో 22 రోజులకు చేరుకుంది. ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26వేల రూపాయలు చెల్లించాలని, భీమా సౌకర్యం కల్పించాలన్న తదితర డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని విఓఏలు డిమాండ్ చేశారు.విఓ గ్రేడింగ్‌లతో సంబంధం లేకుండా వ్యక్తిగత ఖాతాలకు జీతాలు చెల్లించాలని, ఆన్‌లైన్ పనులను తమతో చేయించకూడదని సూచించారు. కార్యక్రమంలో విఓఏలు షేఖ్ సిరాజోద్దిన్, పి మల్లికార్జున్, పి సూర్‌రెడ్డి, సోఫీయోద్దిన్, ఎన్ సిద్దప్ప, కె వసంత, మహమ్మద్, జి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు తరలివెళ్లిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు


హైదరాబాద్‌కు తరలివెళ్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**కొమురవెల్లి, మే 8, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో హైదారాబాద్‌లోని సరూర్‌నగర్‌లో నిర్వహించిన యువ సంఘర్షణ సభకు మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని అయా గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నినాదాలు మార్మోగాయి. తరలివెళ్లిన వారిలో పార్టీ శ్రేణులు బుడిగే గురువయ్యాగౌడ్, లింగంపల్లి శ్రీనివాసల్, నాగమల శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్, లింగంపల్లి కనకరాజు, బ్రాహ్మణపల్లి చంద్రయ్య, పోతుగంటి రవి, జనగామ శ్రీకాంత్, వంగ ప్రసాద్‌రెడ్డి, సానది నాగరాజు, బుడిగా ఐలెన్‌గౌడ్, రమేష్, అశోక్‌గౌడ్, ఎర్రుపల రాజు తదితరులు ఉన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కొహెడ, మే 8, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని కొహెడలో పిఏసిఎస్ అధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ చైర్మన్ పెర్యాల దేవేందర్‌రావు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులు 14 శాతం తేమ ఉండేలా చూసుకొని మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలన్నారు. మొక్కజొన్న క్వింటాలకు రూ.1962 మద్దతు ధర చెల్లించడం జరుగుతుందన్నారు. ధాన్యం అమ్మే రైతులు తమ వెంట పంట నమోదు ధృవీకరణ ప త్రం తీసుకరావాలన్నారు. వైస్ ఎంపిపి తడ్కల రాజిరెడ్డి, సర్పంచ్‌లు పెర్యాల నవ్య దేవేందర్‌రావు, తోట భాగ్యలక్ష్మీ అంజనే యులు, గాజుల రమేష్, చంద్రయ్య, నాయకులు అవుల మహేందర్, మల్లేశం, గవ్వ కిషన్‌రెడ్డి, కార్యదర్శి ముంజ మల్లికార్జున్, సాయికుమార్, చందు, హమాలీలు, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు పనుల పరిశీలన

**కొమురవెల్లి, మే 8, ప్రభాతవార్త :** కొమురవెల్లి కమాన్ నుచ కొమురవెల్లి గ్రామం వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అదేశాల మేరకు సోమవారం ప్రజాప్రతినిధులు, మల్లన్న దేవాలయం చైర్మన్, సంబంధితశాఖ అధికారులు పరిశీలించారు. రోడ్డు పనుల్లో నాణ్యత లోపించకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చూసి వినియోగంలోకి తేవాలన్నారు.ప్రజాప్రతినిధులు, మల్లన్న దేవాలయం చైర్మన్, సంబంధితశాఖ అధికారులు గీస బిక్షపతి, సిద్దప్ప, తలారి కిషన్, డిఈ, ఎఈలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేలాన్ని జయప్రదం చేయండి

**- బీఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేశ్వరశర్మ**

**రాయపోల్,మే8 ప్రభాతవార్త** బీఅర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నేడు మండల పరిధిలోని వడ్డేపల్లిలోని వీరభద్ర రైస్‌మిల్ ఆవరణలో ఏర్పాటు చేసినట్లు మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేశ్వరశర్మ తెలిపారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ బూత్ స్థాయిలో బలోపేతం చేయడానికి ఆత్మీయ సమ్మేళనం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రాయపోల్ మండలంలోని గౌరవ ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు,వార్డు సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఉదయం 11 గంటలకు నిర్వహించే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, నాయకులు రాజిరెడ్డి, ఇప్పదయాకర్ పాల్గొన్నారు.

**నవీన్‌ను సన్మానిస్తున్న రామరాజు**

**గజ్వేల్, మే 8 (ప్రభాతవార్త):** బ్రహ్మంగారి కాల జ్ఞానాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన తిరిగి చెప్పుకుంటూ భక్తులను చైతన్యపరుస్తున్న విశ్వబ్రాహ్మణ ప్రచారకులు, రొంజ వాయిద్యులు కల్లెపల్లి నవీన్‌ను సోమవారం ఆర్అండ్ఆర్ కాలనీకి విచ్చేసిన సందర్భంగా రామకోటి భక్తసమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు.

# యూటర్న్‌ను తెరిపించండి.. ప్రజల ఇబ్బందులు తీర్చండి

**కార్పోరేటర్ ట్రాఫిక్ పోలీసు అధికారులకు సూచన**

**రామచంద్రాపురం, మే 8, ప్రభాతవార్త:** రామచంద్రాపురం వద్ద మూసివేసిన యూటర్న్ రోడ్డును తెరిపించి ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని రామచంద్రాపురం కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ట్రాఫిక్ పోలీసు అధికారులకు సూచించారు. సోమవారం రోడ్డులో రోడ్డు నెంబర్ 2, సాయి నగర్ కాలనీ వాసులు, ట్రాఫిక్ ఎసిపి ధనలక్ష్మి, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కిరణ్‌కుమార్, బాస్కర్‌లతో కలిసి కార్పొరేటర్ పుష్పనగేష్ మూసివేసిన యూటర్న్ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ యూటర్న్ మూసివేయడంలో మహిళలు, వృద్దులు, చిన్నారులు రోడ్డును దాటేందుకు ఇబ్బం దులు పడుతున్నారన్నారు. యూటర్న్‌ను వెంటనే తీసేయాలని సూచిచంగా ఎసిపి ధనలక్ష్మి సానుకూలంగా స్పందించినట్లు కార్పోరేటర్ వివరించారు. నాయకులు కుమార్‌గౌడ్, లక్ష్మన్ యాదవ్, రవికిరణ్‌గౌడ్, ప్రవీణ్, జైపాల్‌రెడ్డి, కిరణ్ గౌడ్, రాజు, భూపాల్‌రెడ్డి, సిఎం మల్లేశ్, కుమ్మరి సత్యానారాయణ, నర్సింగ్ గౌడ్ పాల్గొన్నారు.

**శ్రీనివాస్ నగర్ కాలనీలో బస్తీ దర్శన్**

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో 12వ బ్లాక్‌లో సోమవారం బస్తీదర్శన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి కార్పోరేటర్ పుష్పనగేస్ జిహెచ్ ఎంసి శానిటేషన్ సిబ్బంది, జలమండలి ఏఈ జనార్థన్‌తో కలసి బస్తీలో పర్యటించి ప్రజల నుంచి సమస్యలను అడగితెలుసుకున్నారు. బస్తీలో డ్రైనేజీ పైప్‌లైన్ పొంగి పొర్లుతూ ఇండ్లలోకి మురుగునీరు చేరుతోందని, ముక్కుపుటలదిరేలా దుర్వాసనతో పాటు ఆరోగ్యం క్షీణిస్తోందని కాలనీ వాసులు కార్పోరేటర్ దృష్టికి తేగా స్పందించిన కార్పోరేటర్ నూతన పైప్‌లైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని జలమండలి అధికారులకు సూచించారు. సిఎం మల్లేశ్, సతీష్ గౌడ్, చాకలి రవి, శ్రీను చాకలి, నందు, శ్రీశైలం పాల్గొన్నారు.


రామచంద్రాపురం వద్ద యూటర్న్‌ను పరిశీలిస్తున్న కార్పోరేటర్, ట్రాఫిక్ ఎసిపి, సిఐల దృశ్యం